# కుండ






పుట్టినప్పుడు పెట్టినపేరు లక్ష్మీనరసింహారావు. ఇంటి పేరు చింతపల్లి అనాలోచితంగా పెట్టుకున్న కలం పేరు అభిమన్య. 1957 నుంచి కథలు రాస్తున్నాను. ఆంధ్రపత్రిక సారస్వతానుబంధంలో నా మొదటి కథ అచ్చయింది. 28 సంవత్సరాల సాహిత్య వ్యవసాయం నిదానంగానయినా

**క్లాసులు ప్రారంభమై పదినిమిషాలైంది. అప్పుడే వచ్చి నా సీట్లో కుచున్నాను. వొళ్ళంతా ఒక్కసారి గగుర్పొడిచినట్లయింది. డిసెంబర్ చలి వణికిస్తోంది అంతవరకూ చిరునవ్వులాంటి ఎండలో స్కూలు ఆవరణలో తిరిగొచ్చాను కాబట్టి, గదిలోకి రాగానే చలి చిరుకోపం ప్రకటించినట్లయింది.**

టేబిల్ మీదవున్న సి.ఎల్. అప్లికేషన్స్ పరిశీలించటానికి ఉపక్రమించాను. స్టాఫ్‌లో సగానికిపైగానే సెలవు తీసుకున్నారు, వచ్చిన వాళ్ళతో క్లాసులన్నీ సర్దగా ఇంకా రెండు మూడు క్లాసుల్లో టీచర్లు లేరు. మానీటర్లకు పెత్తనమిచ్చి వచ్చాను. రూల్సు చాలా వున్నాయి పాటించాలనుకుంటే పాటించటమే కుదరదు. హెడ్ మాస్టర్ సర్వాధికారికాదుమరి. ఉన్న సౌకర్యాన్నే విశ్శేషంగా వాడుకోవాలని ఉపాధ్యాయుల తాపత్రయం. స్కూలు సఫరవుతుందీ – విద్యార్థులు నష్టపోతారూ - వంతుల వారిగా ముగ్గురు నలుగురు సెలవు ఖర్చు చేసుకోమని సలహా ఇస్తూనే వుంటాను. అక్కడే మొదలవుతుంది తిరుగుబాటు. ప్రజాస్వామ్యంలో తిరుగుబాటును ఎదుర్కోవటమంటే అపహాస్యమై పోవటమే. అంచేత నేనేకాదు – ఏ హెడ్‌మాస్టరైనా – మరో ఆఫీసరైనా స్టాఫ్‌తో తగూ పెట్టుకోటానికి సాహసించడు. అలా సాహసించాలనుకునే వాడు పరమ మూర్ఖపు శిఖామణైనా కావాలి, లేదా మంత్రిగారి తమ్ముడైనా కావాలి.

ప్రతి డిసెంబర్‌లోనూ నా ఆలో

నిర్విరామంగా సాగిస్తూనే వున్నాను. కథైనా మరే ఇతర రచనైనా పాఠకుల్ని ఆలోచింపచేసేదిగా వుండటం వాంఛనీయమేకాని, పాఠకుల అవగాహనా శక్తికి పరీక్షపెట్టేదిగా వుంటేమాత్రం- రచయిత నేరంచేసినట్లేనని నా అభిప్రాయం.

—అభిమన్యు

చనులు అలా సాగుతూనే వున్నై. చదువు దారి చదువుగా – పరీక్షలదారి పరీక్షలదిగా పొంతన లేకుండా ఎకడమిక్ సంవత్సరాలు దొర్లిపోతూనేవున్నై.

అటెండెన్సు రిజిస్టర్‌లో సి.ఎల్. మార్కుచేసి బజర్ నొక్కాను. యాదయ్య ప్రత్యక్షమైనాడు. అటెండర్ కుర్రాడు. వయసులో చిన్న. పనిలో మిన్న.

ఏదో చెప్పాలనుకుంటున్నలోపలే యాదయ్య అన్నాడు –

"ఎవరో వచ్చారు, సార్."

లోపలికి రమ్మను – ఈ అప్లికేషన్లు సుందరమ్మకివ్వు.

అప్లికేషన్లు తీసుకొని జూనియర్ అసిస్టెంట్ సుందరమ్మ గదివైపు వెళ్ళిపోయాడు యాదయ్య.

ఒకరు కాదు. ఇద్దరొచ్చారు వాకిట్లోకి. వెంట కుర్రాడొకడున్నాడు.

ఇద్దరి నమస్కారాలు స్వీకరించి కుర్చీలు చూపించాను. పిల్లవాడు వరండాలోనే వుండి పోయాడెందుకో. ఆ ఇద్దర్లో ఒకాయన ముఖంతోనాకు బాగా పరిచయముంది. నగర శివార్లలోవున్న ఒక గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్. పేరు పరబ్రహ్మం. వాడుకలో "పర" చెరబడిపోయి వట్టి బ్రహ్మం మిగిలిపోయింది. బహుశా నాముఖాన్ని చూడగానే ఆయన మనసులో జ్ఞాపకాల పుటలు తెరుచుకునే వుంటై, ఎందుకంటే. మా ముఖపరిచయం త్రేతాయుగం నాటిదికాదు. ఈ శతాబ్దంలోని ఎనభయ్యవ దశాబ్దంలో నడుస్తున్న నాలుగో సంవత్సరపు ఉత్తరార్ధం నాటిదే, అంటే – మూడు నాలుగు మాసాలుగానే ఇరువురం ఒకరి ముఖాల్నొకరం అవలోకించుకుంటున్నామన్నమాట.

ఏవిటో పనిమీద వచ్చినట్లున్నారు, చెప్పండి అన్నాను. కళ్ళజోడు తీసి టేబిల్‌పైన పెడుతూ.

రెండో వ్యక్తి నోరు తెరవబోయాడు తొందరపడి. బ్రహ్మం హస్త విన్యాసంతో నివారించాడాయన్ను.

"ఆహా. తమతో చిన్నపనుండే వచ్చాం మాస్టారూ."

"కానీ. వేరే పనిగురించి అర్జంటుగా వెళ్ళాలి. మళ్ళీ వచ్చి దర్శనం చేసుకుంటాం". అంటూనే క్షణం వ్యవధి యివ్వకుండా లేచి నించున్నాడు బ్రహ్మం.

"మీ ఇష్టం అలాగేరండి" అన్నాను. కాస్త ఖంగుతిన్నా ముఖంలో వ్యక్తం కాకుండా.

మరోసారి నమస్కారాలు పారేసి చకచక వెళ్ళిపోయారిద్దరూ.

ఎడ్మిషన్‌కోసం వచ్చుంటారు అనుకున్నాను. డిసెంబర్‌లో ఎడ్మిషనేవిటి నా ముఖం. రూల్సు ప్రకారం ఏదీ జరగటంలేదు కాబట్టి, సంవత్సరాంతంలో ఎడ్మిషన్లకొచ్చే ప్రబుద్ధులుకూడా వున్నారు. గవర్నమెంట్ స్కూళ్ళు పుష్పక విమానాలని జగమెరిగినసత్యం కదా, అందుకోసమో – మరెందుకోసమోగాని, విషయాన్ని సూచనప్రాయంగానైనా తెలపలేదు బ్రహ్మం. ఆయసలా పోలీసులు తరుముతున్నట్లు పరుగెత్తి పోవటానికి కారణం ఒక్కటే తోస్తుందినాకు. నగర పరిహద్దుల్లో వున్నా – ఆయనగారి అధికార పరిధిలో లేని ఈ గవర్నమెంట్ స్కూలుకు నేను హెడ్‌మాస్టర్‌నని బ్రహ్మంకు తెలిసుండదు. నన్ను చూడగానే గుండెల్లో రాయిపడి వుంటుంది. నోరు తెరిచి ఏడవటానికి బుద్ధి అనుమతిచ్చివుండదు. అంచేత వచ్చిన



పనిని నాలుక మడతల్లోనే మూసిపెట్టి చెల్లని మొహంతో జారుకున్నాడు.

❊ ❊ ❊

ముందుగానే నిర్ణయించుకున్న ప్రకారం రెండురోజుల తర్వాత గ్రామ పంచాయితీ కార్యాలయంలో అడుగు పెట్టాను – ఎప్పటి మాదిరే సగంరోజు సెలవు పెట్టి. గడిచిన మూడునాలుగు మాసాల్లో నా సెలవులో ముప్పాతిక భాగం ఈ కార్యాలయం చుట్టూ తిరగటానికే ఖర్చయింది.

ఆ పుణ్యం బ్రహ్మంగారిదే. ఆయన అధికార పరిధిలోవున్న ఓ కొత్త కాలనీలో నాకు చేరెడంత ప్లాటు వుంది. ఆ ప్లాటులో పిట్టగూడంత ఇల్లు కట్టుకోవాలని ప్లాను సమర్పించాను. నాలుగు నెలలైంది. సలభై ప్రదక్షిణాలు చేసాను. అది నిష్ప్రయోజనమైన వ్యాపారమని నాకు తెలియ జెప్పటానికి అక్కడి సిబ్బంది సకల ప్రయత్నాలు చేసారు. చివరకు నిర్మొహమాటంగా నా మొహంమీదే చెప్పిందాడు బ్రహ్మం. ప్రదక్షిణాలు పరానికే గాని – ఇహానికి మాత్రం దక్షిణలే సోపానాలని. ఓ రోజు అరఫర్లాంగు దూరంనన్ను వెన్నంటి వెంటాడి ఉపదేశించాడు – బ్రహ్మంగారి బంట్రోతు బలరామయ్య. ఇది జరిగి రెండు నెలలైంది. అప్పటి నుంచి బ్రహ్మం ఆఫీసులో కాలుపెట్టకూడదనుకున్నాను నేను. ప్లాను శాంక్షన్ చేస్తాడా ఇల్లు కట్టుకుంటాను. లేదా – ఈ జీవితాన్ని అద్దె ఇళ్ళల్లోనే వెళ్ళదీద్దామనే పట్టుదల వహించింది మనసు. ఎవడి ఉద్యోగ ధర్మం నిర్వర్తించటానికి వాడికి జీతం ముడుతూనేవుండగా –ఇలా గడ్డికరవటమెందుకో అర్థంకాదు. అవసరమని సమర్థించుకుంటూ ఆత్మవంచనకూ – పాలక వర్గాల సంస్కృతిని చెప్పి ముసురుకుంటూ ప్రజావంచనకూ పాల్పడుతున్నారిలాంటివాళ్ళు.

నా ఉనికిని గమనించగానే ఛటుక్కున లేచి నించున్నాడు బ్రహ్మం. ఎన్నడూ లభించని గౌరవ పురస్కారానికి తొలిమెట్టది. నేను వూహించిన పరిణామమే.

"దయచేయండి మాస్టారూ!" అని సాదరంగా ఆహ్వానించాడు అలవాటు లేని తెలుగులో.

బ్రహ్మం ఎదురుగా ఆసీనుడైనాడు వెంటనే బజర్ మోగింది, బలరామయ్య హాజరైనాడు,

"ప్లాను శాంక్షన్ చేసిన ఫైలివ్వు బలరాం."

ఒకటిన్నర నిమిషంలో ఫైలు తెచ్చి టేబిల్ మీద పెట్టాడు బలరామయ్య.

కార్యార్థినై వచ్చినవాడ్ని నోరు తెరిచి అడక్కుండానే పని జరిగిపోతోంది విచిత్రంగా. కాసేపు ప్లాను నిశితంగా పరిశీలించాడు బ్రహ్మం. అన్ని విధాల తృప్తిచెందినట్లు ఆనవాలుగా– తలను ఆరుసార్లు వూగించడమే నాకు విస్మయం కలిగించింది. అంతకు ముందు ప్లానంతా తప్పుల తడకన్నవాడూ అతనే మరి.

"మాస్టారూ, ఇదండీ మీ ప్లాను. ఎలాంటి సవరణలు లేకుండా శాంక్షనై పోయింది. భలే నీట్‌గా వుందంటే నమ్మండి. సారీ సార్! తీరుబడి లేక చాలా డిలే జరిగిపోయింది. అన్యథా భావించవద్దు.

నమ్రతగా ప్లాను చేతికందించాడు బ్రహ్మం. న్యాయంగా కృతజ్ఞతలు చెప్పకూడదు. కాని పెదాల చివర్నే కాచుకుకూచున్న థాంక్స్ అవ్యక్తంగానే దూకేసింది.

రోడ్డున నడుస్తుండగా మొన్న బ్రహ్మం ప్రదర్శించిన వినయస్ఫూర్తి అవగతమయింది నాకు.

❊❊ ❊❊❊ ❊❊


తెల్లవారి తొమ్మిదిన్నర.

లిప్తపాటు నమ్మించకపోయినా– బ్రహ్మం సాక్షాత్కరించాడు కళ్ళల్లో. అతన్ని– తోడొచ్చినతన్ని ఆఫీసులో సుఖాసీనుల్ని చేసి, ... వెళ్ళాను. మర్నాడు వరండాలో బెంచీమీద కూచున్నాడు.

పావుగంటకి తిరిగి ఆఫీసు ... వచ్చాను. ఇద్దరూ లేచి సవినయంగా నమస్కరించారు. చిరునవ్వుతో స్వీకరించాను.

"ఇతను నా బావమర్ది మాస్టారూ. పేరు రాములింగం. వారం క్రితమే ట్రాన్స్‌ఫరై హైదరాబాదు సిటీకొచ్చాడు. ఉండడమయితే మా వూళ్ళోనే. ఇతని కొడుకు ఆ కుర్రాడు. తొమ్మిదోక్లాసు చదువుతున్నాడు. మా ఊరికి బాగా దగ్గరలోవున్న గవర్నమెంటు స్కూలు ఇదొక్కటే. ప్రయివేటు స్కూళ్ళవాళ్ళు ఎటూ చేర్చుకో

> **అమాయకత్వం**
>
> "వైద్యుడి దగ్గర నిజం చెప్పాలి.... అన్ని విషయాలు దాచకుండా చెప్పు" అన్నాడు డాక్టర్ పేషంటుతో.
>
> "అన్ని విషయాలు చెప్పి ఆఖరుగా నా దగ్గర డబ్బులు కూడా లేవండి" అని చెప్పాడు అమాయకంగా.



కోరని మీ దగ్గరికొచ్చాం. ఆఫ్ కోర్స్- సంవత్సరం చివరలో వచ్చి ఎడ్మిషన్ అడగటం సమంజసం కాదనుకోండి. కాని, ఏం చేస్తాం చెప్పండి. ట్రాన్స్‌ఫర్లు చేసేవాళ్ళు ఇవన్నీ ఆలోచించడంలేదు. పిల్లల్ని కన్నందుకు ఇలాంటి బాధలు పడక తప్పదు మనం. దయచేసి మా కుర్రాడ్ని మీ స్కూల్లో చేర్చుకోవాలని మా ప్రార్థన."

పిల్లవాడి తండ్రిని ఇబ్బంది పెట్టకుండా తనొక్కడే బహువచనంలో ప్రార్థించాడు బ్రహ్మం. ప్రార్థన వలన సర్వ కార్యములు సాధించదగుననే కొందరి విశ్వాసానికి ప్రతిరూపంలా. అతనిని ప్రార్థనని నేను మన్నించక పోవడం జరగదనే గర్వం బ్రహ్మం కళ్లల్లో నిండుగా ప్రసరించింది.

"పిల్లవాడి ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్- ప్రోగ్రెస్ రిపోర్టూ ఇవ్వండి." అన్నాడు మామూలుగా.

"ఒరే మల్లేశం! అవి తీసుకుని ఇట్రారా?" అని కొడుకుని కేకేసాడు రామలింగం.

లేగదూడలా భంగున దూకుతూ వచ్చాడు మల్లేశం. చురుకైన వాడేనని పించింది.

"సర్టిఫికెట్లు సారుకివ్వు" అన్నాడు బ్రహ్మం. చేతిలో వున్న కవరు నా టేబుల్‌మీద పెట్టాడు మల్లేశం. టీ.సి., ప్రోగ్రెస్ రిపోర్టూ పరిశీలిస్తున్నాను.

"మీ ఉపకారం మరిచిపోం మాష్టారూ మీరు సీటివ్వలేకపోతే శాన కష్టమై పోతుంది. పిల్లవాడ్ని బాగా చదివించే పూచి మాది. మీరేం సంశయించొద్దు సార్. ప్లీజ్...."

అనవసరంగా నన్ను చికాకుపెడుతున్నాడు బ్రహ్మం. నిన్న నాకు చేసిన మహోపకారాన్ని తెల్లవారేసరికే మర్చిపోయి వుండనని అతనికి తెలుసు. కాని, కళాత్మకంగా గుర్తుచేస్తున్నాడన్న మాట. లౌకిక విద్యల్లో ఆరితేరి.

అంతగా చెప్పాల్సిన పనిలేదు బ్రహ్మంజీ. మీ కుర్రాడ్ని ఎడ్మిట్ చేసుకుంటాను. అని అభయమిచ్చి, ఎడ్మిషన్ ఫారం ఇచ్చాను. మరో పది నిమిషాల్లో పని పూర్తిచేసుకుని సెలవు తీసుకున్నారు. బ్రహ్మం.... రామలింగం. కుర్రాడ్ని క్లాసుకు పంపించాను. కుర్రాడి యోగ్యతనూ- తండ్రి పరిస్థితినీ పరిగణలోకి తీసుకుని ఎడ్మిషన్ ఇచ్చానని బ్రహ్మం అనుకోవాలని నా ఆకాంక్ష. యథార్థం కూడా. కానీ, ఓరేసినా అతనలా భావించడు. మూడు మాసాలకు పైగా గడ్డి కరవడంకోసం నన్ను ముప్పుతిప్పలు పెట్టి చివరకు ఫ్రీగానే ప్లాను శాంక్షన్ చేసినందుకు ప్రత్యుపకారంగానే నేనూ గడ్డి కరవకుండా ఎడ్మిషన్ ఇచ్చాననుకుంటాడు. ఎంత మురికి ఆలోచన.

కార్యాలయాల్లో మురికి. విద్యాలయాల్లో మురికి. సర్వత్రా మురికి పేరుకుపోయిన ఈ వ్యవస్థ పెద్ద మురికి కుండ. ఐనా, కోటానుకోట్ల తాడితులూ, పీడితులూ, బాధా సర్ప దష్టులూ నిబ్బరంగా నివురుకప్పిన నిప్పులాఉన్నారంటే- రేపో మాపో ఈ మురికి కుండ బద్దలుకొట్టబడుతుందనే బలమైన ఆశతోనే●

## ఫోటో బాక్స

### సొరంగంలో స్కేటింగ్

రోడ్లను దున్నేసి పైప్ లైన్లనువేయడమో, కన్నాలు పూడ్చడమో- మన దేశంలోని వాహనాల డ్రైవర్లకే కాదు విదేశాలలో కూడా ఇబ్బందికరంగానే పరిణమించింది. దాన్ని అధిగమించడానికి ఇప్పుడో కొత్త పద్ధతిని కనిపెట్టారు.

భూగర్భంలో ఉండే ఈ సొరంగాలలోకి మొదట ఆక్సిజన్‌ను పంపిస్తారు. తర్వాత రిపేరు చేసే వ్యక్తి పైప్ లైన్ లో ప్రయాణించి లైనులో ఎక్కడ పగులున్నదీ కనుక్కొని దాన్ని పూడుస్తాడు. ఈ పద్ధతి వల్ల అనవసరంగా ఎప్పుడంటే అప్పుడు రోడ్డు తవ్వనక్కరలేదు. రిపేరుచేసే వ్యక్తి ఒక చక్రాల బల్లను నడుముకు కట్టుకుని సొరంగంలో స్కేటింగ్ చేస్తాడు.



